విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 6 నవంబరు, 2025 | 4 పేజీలు

నేడు మంత్రి నారా లోకేష్ దగదర్తి రాక

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

విశాలాంధ్ర - దగదర్తి : రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం దగదర్తికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 6 గంటలకు మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని నివాసం నుంచి బయలుదేరి 9.30 గంటలకు కావలి నియోజకవర్గం దగదర్తికి చేరుకుంటారు. దగదర్తిలో ఏపీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ దుర్మార్గం: కాకాని పూజిత

విశాలాంధ్ర:-మనుబోలు: మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని రాష్ట్ర మహిళ వర్కింగ్ విభాగం ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ విమర్శించారు బుధవారం ఆమె మనుబోలు మండలం పిడూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తోందని తమ రాష్ట్ర నాయకులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రైవేటీకరణ ఆపేందుకు వైఎస్ఆర్సిపి నిరంతర పోరాటం చేస్తుందని అన్నారు. కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే పేదలకు వైద్యం అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ కాలేజీలు నిర్మించి ప్రారంభించారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులను ధారా దత్తం చేయడం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యువత, మహిళలు ప్రజలు ప్రైవేటీకరణ పై వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏ గ్రామానికి వెళ్లిన అపూర్వ స్పందన లభిస్తోందని అన్నారు. సర్వేపల్లి లో కోటి సంతకాల సేకరణ కు భారీగా ప్రజలు తరలివచ్చి సంఘీభావం తెలుపుతున్నారని అన్నారు. కాలేజీల ప్రైవేటు కరుణ నిర్ణయం కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మోసపు నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. తాను కూడా నేను అలాగా సేవలందించేందుకు ఎంతో నమ్మకంగా ముందుకెళ్తానని భరోసా కల్పించారు. ముందుగా తమ గ్రామానికి విచ్చేసిన కాకాని పూజితమ్మకు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బొకే శాలువాతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జానకిరామిరెడ్డి, మో చర్ల వెంకయ్య ,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, కో ఆష్షన్ నాగూర్, కసుమూరు పెంచలయ్య, దయాకర్, ఆవులతలసిరామ్ యాదవ్, గుంజి రమేష్, రవి, నరేంద్ర ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కావలి కేసీసీ శిబిరంలో సంబరాలు

విశాలాంధ్ర-కావలి: ఐసీసీ మహిళల ప్రపంచకప్-2025 ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని, కావలి పట్టణంలో మంగళవారం కావలి క్రికెట్ అసోసియేషన్ క్లబ్ (కేసీసీ) ఆధ్వర్యంలో ఉత్సాహభరితమైన సంబరాలు జరిగాయి.కేసీసీ క్లబ్‌లో జరిగిన ఈ విజయోత్సవంలో కావలి కే సి సి అధ్యక్షుడు సిద్దు, చిన్నారి మహిళా క్రీడాకారులతో కలిసి కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ, "నేడు పురుషులతో సమానంగా మహిళలు క్రికెట్‌లో ప్రపంచకప్ సాధించడం దేశానికే గర్వకారణం. ఇది మన దేశంలో మహిళా సాధికారతకు నిదర్శనం," అని కొనియాడారు. కేసీసీ క్లబ్ ద్వారా దాదాపు 70 మంది క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రుల సహకారంతో కేసీసీ అద్భుతంగా రాణిస్తోందని, రాబోయే రోజుల్లో మరింత మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి, జాతీయ స్థాయికి ఎదగడానికి కృషి చేస్తామని తెలిపారు.తమ క్లబ్ నుంచి ఇప్పటికే మహేష్, యశ్వంత్, రిషిత వంటి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించారని వెల్లడించారు. మరికొంతమంది త్వరలోనే జాతీయ స్థాయికి ఎదగా లని ఆకాంక్షించారు. క్రికెట్ స్టేడియం కు ఏ అవసరం ఉన్నా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కెసిసి సభ్యులు రాంబాబు, రఫీ, సుబ్బరామిరెడ్డి,రాజేష్, ఏడుకొండలు, మధుసూదన్ , సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులకు పిహెచ్‌పి అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నెల్లూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షులుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మస్తాన్ భాషా,కార్యదర్శి డాక్టర్ రామ్మోహన్లకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పి.హెచ్.పి అధ్యక్షులు శాఖవర పు వేణుగోపాల్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులకు ఒక గైడ్లాఉపయోగపడుతుందని అనడంలో సందేహం లేదని, నెల్లూరు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఐయంఏని ఇంకా ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారన డంలో అతిశయోక్తి లేదన్నారు. వైద్యులకు కావలసిన సలహా, సహాయ, సహకారాలు అందిస్తూ వైద్య విధానంలో నూతన ప్రక్రియలు తెలియజేసేందుకు కూడా ఐఎంఏ ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఇంకా వారి సమస్యలను పరిష్కరించడంలో కూడా ముందుంటుందని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు జిల్లాలో ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉందని కొనియాడారు. వైద్యుల సంక్షేమానికి కృషి చేయడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ షేక్ మస్తాన్ భాష, రామ్మోహన్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు గ్రామాలలో ప్రాథమిక వైద్య సేవలందిస్తూ, క్లిష్టతరమైన, కష్టతరమైన, అత్యవసర కేసులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసి, రోగి ప్రాణాలను నిలబెట్టాలని, గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించి, సత్వరం వారికి మెరుగైన చికిత్స కొరకు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, కే. రామ రాఘవయ్య, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి. రమణయ్య పాల్గొన్నారు.

పొదలకూరు తాసిల్దార్ కార్యాలయంలో దుస్థితి

ఒకటి,రెండుకు వెళ్లాలన్నా... కష్టమే...

మహిళా అధికారుల బాధలు వర్ణనాతీతం.. శిధిలావస్థలో మరుగుదొడ్లు.

విశాలాంధ్ర - పొదలకూరు: కొన్నేళ్ల క్రితం అధికారులంతా వేకువనే రోడ్డెక్కేవారు. ఎవరైనా చెంబుతో కనిపిస్తే, చాలు చెలరేగిపోయేవారు. ఆరుబయట మల, మూత్ర విసర్జన చేసేవారిపై కన్నెర్ర చేసేవారు. మరోసారి కనిపించారో ఖబడ్దార్.. అని హెచ్చరించేవారు. మరుగుదొడ్లు నిర్మించుకోండని ఉపదేశించేవారు. స్వచ్ఛభారత్ పై అలవోకగా ప్రసంగించేవారు. ఇప్పుడు అవన్నీ పక్కన పడేసి.. పనులన్నీ మానేసి ఊరూవాడా తిరుగుతున్నారు. మరుగుదొడ్ల లక్ష్యం పూర్తి అయ్యేందుకు రేయింబవళ్లు శ్రమించేవారు. ఊరందరికీ మరుగుదొడ్ల ఉపయోగాలు వివరించే అధికారుల కార్యాలయాల్లో ఈ దృశ్యం దారుణంగా ఉంది. పొదలకూరు తాసిల్దార్ కార్యాలయంలో శిథిలావస్థలో మరుగుదొడ్లు. ఒకటికి, రెండుకు వెళ్లాలంటే, కష్టమే... ఇక మహిళా అధికారుల బాధలు వర్ణనాతీతం గా ఉంది. తాసిల్దార్ ఉండే రూమ్ లో తప్ప మిగిలిన సిబ్బందికి మరుగుదొడ్లు లేవు.. ఏ చెట్టో...పుట్టో... చూసుకోవలసిన పరిస్థితి. మహిళా ఉద్యోగుల పరిస్థితి చెప్పడానికి సాధ్యం కాదు . దారుణం... దారుణం. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలకు మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. ఒకే చోట అన్ని శాఖల భవనాలు ఉన్నాయని సంతోషించాలో, ఆవరణలో మరుగుదొడ్ల సౌకర్యం లేనందుకు విచారించాలో... తెలియని పరిస్థితి నెలకొంది. ఉపాధి హామీ, స్వచ్ఛభారత్ పథకాల పేరుతో ఊరూరా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామని చెబుతున్నారే.. గాని వారి కార్యాలయంలో మరుగుదొడ్లు నిర్మించుకోరు. ఇంట గెలిచి, రచ్చ గెలవాలన్న సామెత మరిచారు అధికారులు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద మరుగుదొడ్ల ఊసే లేదు. ప్రభుత్వ భవనాలన్నీ దాదాపు ఒకేచోట ఉన్నాయి. సోమవారం నుంచి శనివారం వరకు వివిధ పనులపై ప్రజలు ఆయా కార్యాలయాలకు నిత్యం అర్జీలు ఇచ్చేందుకు వందలాది మంది వస్తుంటారు. ఈ కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు లేకపోవడం తో అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లేనిపక్షంలో ఇంటికి వెళ్లేంతవరకు ఉగ్గబడుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి, తాసిల్దార్ కార్యాలయంలో మరగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని పెన్న బద్దవోలు గ్రామంలో పెన్నానది ఒడ్డున వెలసియున్న రామలింగేశ్వరస్వామి ఆలయానికి కార్తీక పౌర్ణమి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు తెల్లవారుజాము నుండి పెన్నా నదిలో స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో కార్తీకదీపం వెలిగించి ఆ శివుని అనుగ్రహం కోసం ప్రార్ధనలు చేసారు. పెన్నా నది తీరాన భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో రాపూరు సర్కిల్ సీఐ సత్యనారాయణ మరియు కలువాయి ఎస్సై కోటయ్యవారి సిబ్బందితో అక్కడ భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నదీతీర ప్రాంతంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీజేపీ ప్రవాస్ యోజన మండలం కార్యశాల

విశాలాంధ్ర -వరికుంటపాడు బీజేపీ వరికుంటపాడు మండల అధ్యక్షుడు ఏనుగు ప్రభాకరరెడ్డి అధ్యక్షతనలో తిమ్మారెడ్డి పల్లిలో సమావేశం జరిగింది . ప్రతి సోమవారం మండలంలో జరిగే జనతావారధి లో పాల్గొనాలి, ప్రతి నెల చివరి ఆదివారం మోదీ గారి మనస్సులో మాట డి డి. సప్తగిరి ఛానెల్ లో ప్రచారం అయ్యే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చూడాలని అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చీదర్ల శివ పార్వతి. మండల ఉపాధ్యక్షులు అరుణరెడ్డి. బూత్ అధ్యక్షులు జానపురం రత్తయ్య, మైనారిటీ మోర్చా గుడిమెట్ల రసూల్, చెరువు చైర్మన్ ఏనుగు రామకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు గడ్డం సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి గడ్డం వెంగళరెడ్డి, బత్తల సురేంద్రకుమార్ లు కార్యక్రమం లో పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి మాలధార భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా మాల ధరించిన భక్తులకు భోజనం వడ్డించి, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదానం అని పేర్కొన్నారు. ప్రతి ఏటా అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు దాతల సహకారం తో భక్తులకు అన్నదానం చేయడం చాలా గొప్ప సేవా కార్యమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని అన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ఇలాంటి భక్తి పరమైన సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య ఎమ్మెల్యే ని గజమాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, మాలధార స్వాములు, భక్తులు పాల్గొన్నారు

రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-లింగసముద్రం: జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జిన బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యవేక్షణలో ఈరోజు లింగసముద్రం మండలంలోని విశ్వనాధపురం గ్రామ పంచాయితీ నందు, మండల పార్టీ ఎంపీపీ పెన్నా కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల,ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సమీకరణ, రచ్చబండ, మండల మరియు గ్రామ పార్టీకి సంబంధించిన వివిధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచగర్ల మాలకొండయ్య, గోసు మాల్యాద్రి, తాటిబోయిన హరిబాబు, గంగాడి కొండయ్య, రాచగర్ల సురేష్, గంగాడి వేణు, చాగంటి రమణయ్య, కిన్నెర మాలకొండయ్య, ఆత్మకూరు రామయ్య,%జప్త%.మాలకొండయ్య, గంగాడి వెంకటేశ్వర్లు, పూరిమిట్ల మాలకొండయ్య, కిన్నెర చిన్నయ్య,నలగట్ల రామయ్య, కుంభగిరి మాల్యాద్రి,అన్నేబోయినపల్లి మాజీ సర్పంచ్ చీమల శ్రీనివాసులు,వంకాయలపాటి వెంకటేశ్వర్లు, దబ్బుగొట్టు కాలేష్, కల్లగుంట ప్రసాద్,డొక్కా సామెలు, మేకనబోయిన కోటయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యడం జరిగింది.

ఆకట్టుకున్న గ్రూపు డ్యాన్సులు



విశాలాంధ్ర-కావలి: డాక్టర్ డి ఆర్ విశ్వోదయ బాలల దినోత్సవం డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో జవహర్ భారతి యం.యం హాలులో పద్మ విభూషణ్ రతన్ టాటా ప్రాంగణంలో వక్తృత్వ పోటీలు, ఏకపాత్రాభినయాలు, గ్రూపు డాన్సులు జరిగాయి. వక్తృత్వ పోటీలలో విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి పాల్గొని తమ ప్రతిభ చాటారు. ఏకపాత్రాభినయాలలో పౌరాణిక,జానపద , సాంఘిక పాత్రలలో నటించిన విద్యార్థులు తమ అభినయంతో, హావభావాలతో అలరించారు. ఈరోజు పోటీలు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ జ్యోతిశ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో ఆర్ మాల్యాద్రి, పి ప్రసాద్ రెడ్డి, బ్రహ్మయ్య పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా జె.కృష్ణ ప్రసాద్ బాబు, అభిమన్యు, కొండలరావు,కరుణశ్రీ, నల్లూరు రామకృష్ణ, నల్లూరు ప్రశాంతి, శిరీష, అమరావతి వ్యవహరించారు.

పట్టణ ప్రవాస యోజన కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి

విశాలాంధ్ర-కావలి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆదేశానుసారం కావలి పట్టణ ప్రవాస యోజన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన పట్టణ ప్రవాస యోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. కావలి పట్టణంలోని పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు, అదేవిధంగా వివిధ మోర్చా కమిటీలు పూర్తిచేయాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. భారతీయ జనతా పార్టీ విలువలు సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని తెలిపారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. నరేంద్ర మోడీ పిలుపుతో ఆత్మ నిర్భరభారత్ ద్వారా ప్రతి ఒక్కరు స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించేటట్లు ప్రజలను జాగృత పరచాల్సిన అవసరం ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్తపై ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలియజేశారు. అనంతరం పట్టణంలోని రామ్మూర్తి పేటలో ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ జిల్లా టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం జీఎస్టీ మండలి సభ్యులు అమరా వెంకట సుబ్బారావు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు పట్టణ ఇన్చార్జి మామిడి వెంకటేశ్వర్లు పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ సుందర శెట్టి సుజి పసుపులేటి సుధాకర్ కార్యదర్శి బలగాని రవికుమార్, కోశాధికారి మన్యం కృష్ణ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మంగమూరు వెంకటరెడ్డి,బొట్లపాటి రమేష్, దేశం ఆంజనేయులు, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు మేదరమెట్ల మణిదీప్, ప్రధాన కార్యదర్శి దేవండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్మకారులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కావలి సమాజంలో చెప్పులు కుడుతూ జీవిస్తున్న నిరుపేదలైన దళిత వర్గాలకు చెందిన చర్మకారులకు ప్రభుత్వాలు ఆర్థికంగా ఎదగటానికి నిరంతరం కృషి చేయాలని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు, సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు కావలి పట్టణంలో చెప్పులు కుడుతూ చర్మకారులు వృత్తి చేసుకొని జీవిస్తున్న నిరుపేదల జీవన విధానాన్ని మాలకొండ రెడ్డి పరిశీలించి ఎండనక వాననక దుమ్ము ధూళి ధ్వని కాలుష్యం వాయు కాలుష్యం ఎదుర్కొని ఆ వృత్తిని చేస్తున్న చర్మకారులని ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు నిరంతరం వారి అభ్యున్నతికి పాటుపడి వారిని ఆదుకోవాలని కోరినారు ముఖ్యంగా ఉదయగిరి బ్రిడ్జి కింద చెప్పులు కుడుతూ పేదరికంలో ఉన్న చింతల శ్రీనివాసులు కలసి వారి కుటుంబం స్థితిగతులు వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. వీరికి బొంకులు మరియు షాపులు బ్యాంకుల ద్వారా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తే వారు కూడా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆకాంక్షించారు స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు ఈ సందర్భంగా మాలకొండ రెడ్డి విజ్ఞప్తి చేసినారు

కన్నులపండువగా కార్తిక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు: మండలంలో కార్తిక పౌర్ణమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఆలయాలన్ని ఆధ్యాత్మిక శోభతో శోభాయమానంగా విరాజిల్లుతున్నాయి. ఆబాలగోపాలంతో ,దీపాల కాంతుల నడుమ భక్తుల సందడి నెలకొంది. పట్టణంలోని చోళులు కాలం నాటి పురాతన శివాలయానికి కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. స్వామి వారికి ప్రత్యేక భిషేకాలు,పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే మండలంలోని శివాలయాలన్నీ భక్త జనంతో కిటకిటలాడాయి. అనంతరం పట్టణంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. కార్తిక దీపం ఉత్తమ ఫలాలను ఇస్తుందని, ఉభయ సంధ్యల్లో శివకేశవ మందిరాల్లో, తులసి సన్నిధిలో దీపాన్ని వెలిగించడం మహోతృష్టమైన సత్కర్మ అని, కార్తిక పౌర్ణమి నాటి దీప దానాన్ని అత్యంత పవిత్రంగా భావించాలని ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి,కుమార్ స్వామి తెలిపారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను గ్రామ పెద్దలు , ఆలయ సిబ్బంది కుమార్ పర్యవేక్షించారు.

మొగళ్లూరులో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలోని సిద్దల కొండపై వెలసి ఉన్న కామాక్షి తాయి సిద్దేశ్వర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జరిపారు. సిద్దలకొండ సమీపంలో ఏర్పాటుచేసిన ఆవరణలో ఈ వ్రతాన్ని ఆచరించారు. అనంతరం గంగవరపు మల్లారెడ్డి యానాదమ్మ, శివారెడ్డి భవాని దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం జరిపారు. ఈ వేడుకల్లో గ్రామం నుంచే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ గ్రామానికి చెందిన భక్తుడు పలుకూరు మల్లికార్జున రెడ్డి ఈ వేడుకలను పర్యవేక్షించారు.

ఉత్తర క్రియలు కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం పైడా రామయ్య కళ్యాణ మండపం వీధిలో డి.ఎల్.ఎన్.ఆర్. ప్రభుత్వ హై స్కూల్లో పి.టి. మాస్టర్‌గా సేవలందించిన దివంగత మన్నెం నరసారెడ్డి ఉత్తరక్రియల కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని మన్నెం నరసారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయనకు ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో మన్నెం కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భగవంతుడు వారికి శక్తి, ఓర్పు ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం కుటుంబ సభ్యులు,స్నేహితులు, బంధువులు,పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని దివంగత నరసారెడ్డి కు నివాళులర్పించారు.

నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

హర్షం వ్యక్తం చేసిన కేకేఆర్ కాలనీవాసులు

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని రమణారెడ్డి కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ప్రధాన సమస్య ట్రాన్స్ఫార్మర్. చిన్నపాటి వర్షం పడినా కాలనీ ప్రజలు అంధకారంలో ఉండేవారు. ట్రాన్స్ఫార్మర్‌కు ఎన్నిసార్లు మరమ్మత్తులు చేసినా సమస్య మాత్రం అలాగే ఉండేది. విషయం స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే సోమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక నాయకులకు ఆదేశాలు జారీ చేయడంతో పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పాత ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కేకేఆర్ కాలనీ టిడిపి నాయకులు పోలిశెట్టి బ్రహ్మయ్య, గుంజి రోహిత్, టిడిపి యువత, కాలనీ వాసులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మాకు ఇళ్లలోంచి రోడ్లోకి వెళ్లే దారులు కల్పించండి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రోడ్లు కాలవల కోసం పది అడుగులు వెడల్పు పది అడుగుల లోతు తోవ్వేసి ఇప్పుడు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులు నెల్లూరు నగరంలోని సాల్ట్ చింతల ప్రాంతంలో ఎటువంటి ముందస్తు నోటీసులు సమాచారము లేకుండా పది అడుగుల లోతు పది అడుగు వెడల్పు రోడ్డు తవ్వేసి పిల్లలనుంచి జనాలు బయటికి వెళ్లేందుకు కానీ వచ్చేందుకు కానీ అవకాశం లేకుండా చేశారు ఇది ఏమని స్థానికంగా ఉండే ప్రజలు అధికారుల ప్రశ్నించగా కాలవల కోసం తవ్వాలని అయితే కాంట్రాక్టర్ పను చేయడంలో జా చేస్తున్నందువలన ప్రస్తుతం మేము ఏమీ చేయలేము అని అవసరం అనుకుంటే మీరు ఏ కాలంలో కట్టుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం సరైనది కాదని స్థానిక ప్రజలు వాపోతున్నారు దీనిపై ఆ ప్రాంత ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకుల్ని అడగగా తమకేమీ పట్టనట్లు వారు వివరిస్తున్నారు ఏది ఏమైనా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ విషయంపై ప్రత్యేక చూపి ఆ ప్రాంత ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వెళ్లేందుకు కానీ లేకపోతే వచ్చేందుకు కానీ అవకాశం కల్పించే విధంగా అదే విధంగా ఈ తవ్విన రోడ్లను తక్షణం నిర్మాణం పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

జెవివి ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

విశాలాంధ్ర- లింగసముద్రం: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెము చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవ రావు మాట్లాడుతూ ఇలాంటి ప్రశ్నలు విద్యార్థులను ఆలోచింపజేసి, శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించజేస్తామని అన్నారు. అనంతరం ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి.శేషారావు, మాధవరావు, షేక్ మస్తాన్ వలి,కె.ప్రభాకర్ పాల్గొన్నారు..

కోటి సంతకాలు- ప్రజా ఉద్యమం

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్య క్షులు, కాకాణి గోవర్ధన్ రెడ్డి , ఆదేశాల మేరకు, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి సూచనలతో మనుబోలు మండలం, మనుబోలు గ్రామపంచాయతీలోని మనుబోలు తూర్పు వీధి ముంగర వీధి లో కోటి సంతకాలు భాగంగా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తూ ప్రజల చేత బుధవారం సంతకాలు సేకరించారు.వైకాపా నేత ముంగర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్య క్రమం లోశవైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాజీ జెడ్పిటిసి దాసరి భాస్కర్ గౌడ్, దువ్వూ రు సుధాకర్ రెడ్డి, ముంగర దశరథ రామిరెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ప్రచార అధ్యక్షులు దాసరి మహేంద్ర వర్మ గౌడ్,మాజీ ఎంపీటీసీ చలగల దయాకర్, యువ నాయకుడు ఆడిపూడి కృష్ణారెడ్డి. లు పాల్గొన్నారు.

ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలం బిరదవోలు గ్రామ పంచాయతీ పరిధిలో బిజెపి నాయకులు ముత్యాల పేట, కళ్యాణపురం బ్రాహ్మణపల్లి, గ్రామాల్లో ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్, ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అను కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పాంప్లేట్ ద్వారా అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పూల ప్రశాంత్ ఉపాధ్యక్షుడు ఆర్ ధనంజయరావు మరో ఉపాధ్యక్షుడు చోప్పా వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి అక్కె%శీ%. జనార్దన్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు సిరిగిరి ఓబులేసు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బి గురుస్వామి ఎస్టి మోర్చా అధ్యక్షుడు ఎం కిష్టయ్య కిసాన్ మోర్చా అధ్యక్షుడు జడ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం దాసరి సురేంద్రబాబు జిల్లా కార్యవర్గ సభ్యుడు ముక్కు రామయ్య మరియు మండల కార్యవర్గ సభ్యుడు రావుల. అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కలువాయి శివాలయంలో అర్చనలు

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి సారవ వద్ద వెలిసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత నీలకంఠేశ్వర స్వామి దేవ స్థానం నందు 9తేదీన తేదీన శివ కుటుంబార్చన కార్తీక మాసం సందర్భంగా ఈ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ పూజారి నరసింహారావు శర్మ, శివ భక్త మండలి సభ్యులు బుధవారం తెలిపారు.

మరుపూరులో యూరియా పంపిణీ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదల కూరు మండలంలోని మరుపూరు గ్రామంలో 400 బస్తాల యూరి యాను వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా కొరకు కార్డులు అందజేసి, అనంతరం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కలిచేటి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎరువుల కొరత గురించి రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలిచేటి శ్రీనివాసులు రెడ్డి,బత్తల శేషు రెడ్డి,బత్తల హరేంద్ర రెడ్డితిక్కవరపు ప్రభాకర్ రెడ్డి,కలిచేటి శివకుమార్ రెడ్డి,చి. నారాయణ రెడ్డి,కురుకోండ వెంకయ్య, అగ్రికల్చరల్ అసిస్టెంట్ శివ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పట్ల

నైపుణ్యం కలిగి ఉండాలి

విశాలాంధ్ర -కందుకూరు : కందుకూరు మండలం లెవెల్ లో విద్యార్థులు కు వృత్తిపరమైన కోర్సు నైపుణ్య పోటీలు విద్యార్థులలోసాంకేతిక పరిజ్ఞానం పట్ల నైపుణ్యం పెంపొందాలని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానో పాధ్యాయులు యమ్ . నరసింహ మూర్తి ఇంచార్జి ప్రధానోపాద్యాయు లు యమ్ . రమణయ్య స్టాఫ్ సెక్రటరీ సిచే. వెంకటేశ్వర్లు మరియు రాంబాబు మరియు బాలా సరస్వతి తదితరులు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలో విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ కోర్సు మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు లా స్కిల్ కాంపిటీషన్ తదితర అంశాలపై నమూనా ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకు న్నాయి. స్కిల్స్ నైపుణ్యం పెంపొందిం చుకో వడం ద్వారా నిత్యజీవితంలో ఎంతో తోడ్పడుతాయని అన్నారు. ఉపాధ్యా యులు విద్యార్థుల సజనా త్మకతను నైపుణ్యాన్ని ప్రశం సించారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయ బడ్డాయి.ఈ ప్రోగ్రామ్ నీ విజయ వంతం చేసిన సిచ్. ప్రతాపరెడ్డి మరియు పి.ప్రసాద రావు లను ప్రధానోపా ధ్యాయులు నరసింహ మూర్తి అభినందించారు.

రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర-మనుబోలు : రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వ నిబంధన ల మేరకు యూరియా లోటు లేకుండా సరఫరా చేస్తామని మనుబోలు సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామ కృష్ణయ్య తెలిపారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మండల అధికారి వెంకటకృష్ణ సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య తో కలిసి రైతులకు యూరియా పంపిణీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం కాకుండానే ముందుగానే రైతు సేవా కేంద్రాలకు, సొసైటీ లకు ముందుగానే యూరియా నిల్వ చేయడం జరిగిందన్నారు. యూరియా సిద్ధంగా ఉన్నందున రైతులు ముందుగానే తీసుకొని వెళ్లి తమ ఇళ్ల వద్ద ఉంచుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడతా విజయ్ యాదవ్, సానే వెంకట రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ గోడను నిర్మించాలి

విశాలాంధ్ర-కావలి: ముసునూరులోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రహరీ గోడ కొంత భాగం కూలిపోయి ఉన్నది దీన్ని వెంటనే కొత్త ప్రహరీ గోడను నిర్మించి బాలికలకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ కోరినారు తుఫాన్ సందర్భంగా మందాటి చెరువు నీరు స్కూలు ఆవరణలోకి వచ్చి పిల్లలకు అసౌకర్యంగా ఉన్నది ప్రహరీ గోడ కొంత భాగం కూలి మరికొంత భాగం చెరువులోకి వాలిపోయి ఉన్నది కావున వెంటనే జిల్లా కలెక్టర్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించి ప్రహరీ గోడను నిర్మించి బాలికలకు రక్షణ కల్పించాలని కోరినారు అలాగే ఈ పాఠశాలకు ప్రభుత్వం మరొక ప్రాంతంలో ఐదు ఎకరాలు స్థలం కేటాయించి తరగతి భవనాలు మరియు టీచర్స్ కు క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని తెలిపారు ఈ సందర్భంగా మాలకొండ రెడ్డి కనకయ్య పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలోకి వచ్చిన నీరుని అలాగే ఉపాధ్యాయులను విద్యార్థిని అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అధికారులు ఆ పాఠశాలను సందర్శించి పాఠశాలకు కనీస వసతులను కల్పించాలని కోరినారు

నేడు జట్లకొండూరుకు మాజీ మంత్రి కాకాణి రాక

విశాలాంధ్ర -మనుబోలు: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జట్ల కొండూరు పంచాయతీకి గురువారం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంకు కొండూరు సత్రంలో పాల్గొనను చున్నారు. నాయకులు, కార్యకర్తలు అందరు పై కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆవుల తులసి రామ్ యాదవ్ జట్లకొండూరు వైస్ ప్రసిడెంట్, సోషల్ మీడియా స్టేట్ జాయింట్ సెక్రటరీ కోరారు.

మున్సిపల్ కార్మికుడు మృతి

విశాలాంధ్ర-కావలి: నాలుగో డివిజన్లో అప్కాస్ పారిశుద్ధ్య కార్మికుడు చేవూరు విజయ్ కుమార్ హఠాన్మరణానికి చింతిస్తూ కావలి అరుంధతి వాడలో స్వగృహం వద్ద ఆయన పార్థివదేహానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లీ అంకయ్య అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ సిపిఐ కావలి నియోజకవర్గం సహాయ కార్యదర్శి దమ్ము దుర్గా బాబు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావు బోయసు శ్రీను మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

మొగిలిచర్లలో కార్తీక పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర-లింగసముద్రం: లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో అవధూత దత్తాత్రేయ స్వామి మందిరం వద్ద కార్తిక పౌర్ణమి సందర్భం గా మహాన్యాస పూర్వక రుద్ర అభిషేకం మహా ముత్తుంజయ హెూమం నిర్వహించారుచుట్టూ గ్రామాల నుంచి వచ్చిన బత్తులు కార్తిక దీపాలు వెలిగించి అ పరమ శివుడు ని దర్శించుకోవాలన్నారు.

అడవిలో శివాలయంను సందర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కార్తీక పౌర్ణమి సందర్భంగా వెంకటాచలం మండలం కాకుటూరు సమీపంలోని శ్రీ దుర్గా భవాని సమేత అభయలింగే శ్వం స్వామి దేవస్థానం(అడవిలో శివాల యం)ను సందర్శించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డిపౌర్ణమి పర్వదినం సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులతో కలిసి శివయ్య ను దర్శించుకునే భాగ్యం కలిగింది. శ్రీ అభయలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని అభి వృద్ధి చేసేందుకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందిశివాలయం ఉన్న అటవీ భూమి 2.50 ఎకరాలకు ప్రత్యామ్నాయంగా రెండింతల విస్తీర్ణం భూమిని ఇచ్చేందుకు ప్రతిపాద నలు పంపారుఅటవీశాఖ అనుమతులు మంజూరైతే దాతల సహకారంతో అద్భు తంగా ఆలయం నిర్మించుకునే అవకాశం ఏర్పడుతుంది ఈ ప్రాంతంలోనే నగరవనాన్ని ఒక మోడల్‌గా తీర్చిదిద్దేప్రయత్నంలోఉన్నాం.ఓ వైపు అడవిలో శివాలయం, మరోవైపు నగరవ నంతో ఈ ప్రాంతం ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లడం ఖాయం అని సోమిరెడ్డి అన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులు

విశాలాంధ్ర-లింగసముద్రం : ఒంగోలులో ఇటీవల జరిగిన 69 జిల్లా స్కూలు గేమ్స్ బ్యాడ్మింటన్ అండర్ -17 విభాగంలో ఖాళేరావు జిల్లాపరిషత్ కు చెందిన విద్యార్థులు పురిమి ధనుశ్రీ, కొత్తకోట క్రాంతి సాయిలు జిల్లాలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. తిరుపతిలో జరుగునున్న రాష్ట్ర స్థాయి పోటీలు జిల్లానుంచి ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి .శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయుడు సిహెచ్.వెంకట కృష్ణతెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

జెసిబితో రోడ్డు మార్జన్ పనులు

సోమిరెడ్డి కి అధికారులు కు బిసి కాలనీ వాసులు కృతజ్ఞతలు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు, ప్రాణం పోతే గాని పట్టించుకోరా అనే శీర్షికపై బుధవారం విశాలాంధ్ర లో ప్రచురితమైన వార్తకు విశేష స్పందన కనబడింది. కథనంపై స్పందించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జాతీయ రహదారిశాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో స్పందించిన రోడ్డు నిర్వహణ అధికారులు మనుబోలు ప్రాంతంలో జాతీయ రహదారి ప్రక్కన ఏర్పడిన గుంటలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో ఎంపీడీవో జలజాక్షి, మనుబోలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం శివ రాకేష్, మనుబోలు గ్రామపంచాయతీ కార్యదర్శి గరుడయ్య సమస్యలు ఉన్న ప్రాంతానికి వచ్చి రోడ్డు నిర్వహణ అధికారులతో చర్చించారు. త్వరలో జాతీయ రహదారి స్థలం ఉన్నంతవరకు అక్రమణలు తొలగించి బైపాస్ రోడ్డు కూడలి నుండి చెర్లోపల్లి గ్రామానికి వెళ్లే మార్గం వరకు సర్వీసు రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రోడ్డు స్థలం ఆక్రమించుకున్న దుకాణా దారులు ఆక్రమణలు స్వచ్ఛందంగాతొలగించుకునేందుకు కొంత సమయం కావాలని అధికారులవద్ద అనుమతి అడిగారు. స్థానిక సమస్యలపై స్పందించి పరిష్కరించేందుకు ఆదేశాలు ఇచ్చిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి, సమస్యను మీడియా ద్వారా తెలియజేసిన మీడియా ప్రతినిధులకు స్థానిక ప్రజలు, వాహనదారులు ధన్యవాదాలు తెలియజేశారు.

టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానంలో విద్యార్థులు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలో మంగళ వారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన చెకుముకి పట్టణ స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో వెంగళరావు నగర్ లోని నలంద విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభను కనబరిచారు . పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎం. రుతీష్, జి. నోమేష్, బి. నిరూప్ లను పట్టణ స్థాయి పోటీలకు పంపగా వారు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఫహీమ్, ప్రిన్సిపల్ ఫరీదా బేగం విద్యార్థులను అభినందించి వారి ప్రతిభను కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో పిల్లలకు చదువుతో పాటు, ఆటపాటలందు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే సబ్జెక్టులందు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. పిల్లలు చదువుతో పాటు టాలెంట్ టెస్ట్ లందు , క్రీడల్లో పోటితత్వం పెంచుకొని విజయం సాధించినప్పుడు అందులో పొందే ఆనందం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంత చిత్తం సుషుమ్న క్రియా యోగతో సాధ్యం

గురుమాత ఆత్మానందమయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరులోని వి.పి.ఆర్. కన్వెన్షన్ సెంటర్ ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. గురుమాత ఆత్మానందమయి నిర్వహించిన సుషుమ్న క్రియా యోగ ధ్యాన దీక్షా కార్యక్రమంలో వేలాది మంది భక్తులు,సాధకులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలు ప్రముఖులు విచ్చేశారు. భారతదేశమే కాదు విదేశాల నుండి కూడా అనేక ఆధ్యాత్మిక సాధకులు హాజరై ధ్యానంలో పాల్గొన్నారు. పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించబడిన ఈ దీక్షా కార్యక్రమం, గురు భోగ సిద్ధర్ , మహావతార్ బాబాజీ, గురుమాత ఆత్మానందమయి అమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఆధ్యాత్మిక వేడుకగానిలిచింది.సంగీతం, ధ్యానం ప్రముఖుల సందేశాలతో కార్యక్రమం సాగింది. ఆత్మానందమయి అమ్మగారి ద్వారా నిర్దేశించబడిన సుషుమ్న క్రియా యోగ ధ్యానం, అమ్మగారి దివ్య అనుగ్రహ భాషణం కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సుషుమ్న క్రియా యోగ ద్వారా ఒక అలౌకిక ఆనందం పొందానన్నారు. తాను చదువుకునే రోజుల్లో ధ్యానం అంటే తెలిసేది కాదని, ఇప్పుడు దాని ప్రాధాన్యత అర్థం అవుతున్నట్లు చెప్పారు. మనిషికి ఉండే అనేక ఒత్తిడులను దూరం చేయడం ధ్యానంతోనే సాధ్యమని, నెల్లూరు ప్రజలకు క్రియ యోగ ప్రాధాన్యతను వివరించేలా కార్యక్రమం ఏర్పాటు చేసిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆత్మానందమయి అమ్మవారి పాదస్పర్శతో ఈ నేల పావన అయినట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమానికి వేదిక అవడం మా అదృష్టమని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని క్రియాయోగ విశిష్టతను తెలుసుకోవాలని ఆకాంక్షించారు.

మానసిక ఒత్తిడిని జయించాలంటే ధ్యానమే ప్రత్యామ్నాయం

నేటి ఆధునిక జీవన శైలికి పిల్లల నుంచి పెద్దల వరకు ఎవరి స్థాయిలో వారు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శ్రీ ఆత్మానందమయి అమ్మవారి అమృత వాక్కుల ద్వారా ధ్యానం యొక్క విశిష్టత గురించి తెలుసుకునే కార్యక్రమానికి హాజరవడం అదృష్టంగా అభివర్ణించారు. సెల్ ఫోన్లు, సోషల్ మీడియా మాయలో పడి పిల్లలు సాంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిత్య జీవితంలో ఎదుర్కొనే స్ట్రెస్ నుంచి విముక్తి పొందాలంటే ధ్యానం ఒక్కటే ఏకైక ప్రత్యామ్నాయం అన్నారు. శ్రీ ఆత్మానందమయి అమ్మవారి ధ్యానం మరియు సాత్విక జీవన విధానం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. సమాజంలో శాంతి, సహనం సామరస్యం పెరగాలంటే ప్రతి మనిషి జీవితంలో ధ్యానం మరియు యోగాను ఒక భాగం చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ కార్యక్రమంలో శాంతా బయోటెక్ అధినేత కె వరప్రసాద్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసియా కప్ బేస్‌బాల్ క్రీడాకారులకు

స్వాగతం పలికిన ఇంటర్నేషనల్ బేస్బాల్ ప్లేయర్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఆసియా కప్ టోర్నమెంట్ లో పాల్గొని ఇండియా టీం కు సెలక్ట్ అయిన నెల్లూరు జిల్లా కు చెందినక్రీడాకారులుఅక్టోబర్ 26వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు చైనా దేశంలోని గ్వాలిలో జరిగిన ఉమెన్స్ బేస్బాల్ ఆసియా కప్ టోర్నమెంట్ లో భారతదేశం తరుపున పాల్గొని స్వదేశానికి తిరిగి వస్తున్నటువంటి ఇండియన్ బేస్బాల్ కోచ్ మల్లికార్జున రెడ్డికి అలాగే ఇండియన్ ప్లేయర్స్ అయినటు వంటి ఆంధ్రప్రదేశ్ కి చెందిన క్రీడాకారులు హేమలత మరియు హర్షిత బుధవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్ట్ నుండి విజయవాడ ఎయిర్పోర్ట్ కు 7.20 నిమిషాలకు రావడం జరిగింది ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ బేస్బాల్ ప్లేయర్ మద్దులూరి కొండలరావు పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలను

ప్రైవేట్ పరం చేయుటకు వ్యతిరేకం

విశాలాంధ్ర-కావలి: ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి మండలం పరిధిలోని తాళ్ళపాలెం గ్రామం లో ఈరోజు కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కావలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.

చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బి. మల్లికార్జున్ నాయుడు ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులు బుధవారం పంపిణీ చేశారు. తుఫాన్ కారణంగా మగ్గాల్లోనికి నీళ్లు రావడంతో కూటమి ప్రభుత్వం నష్టపోయిన చేనేత కార్మికులను ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి బియ్యం 50 కేజీలు, చక్కెర ఒక కేజీ, కందిపప్పు ఒక కేజీ, నూనె కేజీ, ఎర్రగడ్డలు ఒక్క కేజీ, తెల్ల గడ్డలు ఒక కేజీ చొప్పున చేనేత కార్మికులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

సాంకేతిక ప్రతిభతో

అందరి దృష్టిని ఆకర్షించిన ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు

విశాలాంధ్ర- కందుకూరు : నవంబర్ 4న కడపలోని కేఎస్ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఇన్నోవేషన్ 2025 కాంపిటేషన్ సాంకేతిక ఆవిష్కరణలకు వేదికగా నిలిచింది. వివిధ ప్రాంతాల నుండి అనేక కాలేజీల విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించిన ఈ పోటీలో, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ, కందుకూరు విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు సాధించారు.సి.ఎస్.ఈ-ఏఐ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం విద్యార్థులు పవన్, రాఘవేంద్ర, గణేష్, మణికుమార్ రూపొందించిన "మల్టీపర్పస్ బ్యాటరీ ఆపరేటెడ్ వెహికిల్ కమ్ ఇంటర్‌కల్టివేటర్" ప్రాజెక్ట్ సాంకేతికతకు కొత్త నిర్వచనం ఇచ్చింది. వ్యవసాయ అవసరాలకు తోడ్పడే విధంగా రూపొందిన ఈ ప్రాజెక్ట్ అందరి ప్రశంసలు అందుకుంది.ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న మార్గదర్శక శక్తి ఆర్ %డ% డీ డీన్ డా. ముప్పా లక్ష్మణరావు. వారి మార్గదర్శకత్వంలో రూపొందిన ఈ ప్రాజెక్ట్‌ను పరిశీలించి మెచ్చిన కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. ఇంజనీరింగ్ కాలేజీని జాతీయ స్థాయిలో గర్వకారణంగా నిలపాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు.